www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం, 7 నవంబర్ 2023 పేజీలు : 10




2లో

ఎన్నికల నిర్వహణకు సరిహద్దు రాష్ట్రాల అధికారులు

## సమన్వయంతో సహకారం అందించాలి

ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

అభివృద్ధి కులంగా..

సంక్షేమమే మతంగా..

# కేసీఆర్ పరిపాలన

- మంత్రి కేటీఆర్
- కడుపునిండా సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమైతం
- రాష్ట్రంలో బిఆర్ఎస్ 100 గెలుసుడే
- కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/(అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమైపోతామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, ప్రజలు ఒక్కసారి ఆలోచించా లని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ టెక్ సెల్ వింగ్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఎటు చూసిన పచ్చదనం, సాగు నీరు, తాగునీరు, సమృద్ధిగా కరెంటు, సుభిక్షంగా పంటలు పండుతున్నాయని, కడుపునిండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నా రు. ఈ తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ ఒక్కసారి కూడా కులాల పేరుతో కుంపట్లు పెట్టలేదని, మతాల పేరుతో మంటలు పెట్టలేదని చెప్పారు. ప్రాంతం పేరుతో పంచాయతీలు పెట్టే ప్రయత్నం చేయలేద ని తెలిపారు. అభివృద్ధే కులంగా, సంక్షేమ మే మతంగా పరిపాలన సాగించారని వెల్లడించారు. అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందనిచెప్పారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు చాలా మంది చాలా ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తు న్నారని విమర్శించారు. మన బతుకులు బాగుచేసిన, తాగు నీరు, సాగునీరు ఇచ్చి మన కండ్లముందే వ్యవసాయాన్ని బాగు చేసిన కేసీఆర్ గురించి తప్ప మరొకరి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు.కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ ను కాంగ్రెస్, బీజేపీ చేతిలో పెడితే ఆగ మైతదని చెప్పారు. ఈ ఎన్నికల్లో సిరిసిల్ల నుంచి మొదలయ్యే జైత్ర యాత్రతో అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించా లని కోరారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నాలుగు నియోజకవర్గంలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని చెప్పారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఏది మంచి, ఏది చెడో సిరిసిల్ల ప్రజలకు తెలుసని మంత్రి కేటీఆర్ అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్రకార్యనిర్వహణ అధ్యక్షునిగా ఉండడంతో మిగతా2 లో..



తెలంగాణ ఉద్యమంలో

## కవులు,కళాకారుల పాత్ర గణనీయం

- ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కవులన్న కళాకారులన్న ఎనలేని అభిమానం
- రామగుండం నియోజకవర్గ అభ్యర్థి,ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** ముఖ్యమంత్రి కేసీఆర్ కి కవులన్న,కళాకారులన్న ఎనలేని అభిమానం,గౌరవమని అందుకే రాష్ట్ర ఆవిర్భావం తరువాత సాంస్కృతిక సారథి పేరిట కళాకారులకు ఉద్యోగాలు కల్పించారని బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి,ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం రాత్రి అడ్డగుంటపల్లిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రామగుండం కళాకారుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్సీ,నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మణరావు తో కలిసి మాట్లాడుతూ మలి దశ తెలంగాణ ఉద్యమంలో కవులు,కళాకారులు పోషించిన పాత్ర గణనీయమైనదన్నారు.రాష్ట్ర సాధన లో వారి కృషిని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మానకొండూరు నియోజకవర్గానికి కళాకారుడు రసమయి బాలకిషన్ కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేసి కళాకారులకు ఉద్యోగాలు కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమన్నారు.మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను సజీవంగా ఒక తరం నుండి మిగతా2 లో..

## మీ వద్దకే అధికారులు...

## అక్కడిక్కడే సమస్యలు పరిష్కారం..



- పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఇది నా హామీ..
- ఇందిరమ్మ రాజ్యంతోనే మీ సమస్యలకు మోక్షం..
- తిరుమలాయపాలెం మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** తిరుమలాయపాలెం :పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను మీ ఆశీస్సులు, దీవెనలు అందించి గెలిపించండి... నేను గెలిచి.. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చాక... మీ వద్దకే అధికారు లను పిలిపిస్తా.... అక్కడిక్కడే మీరు ఎదుర్కొంటున్న సమస్యలను... న్యాయబద్ధమైన మీ కోరికలను పరిష్కారం చేయిస్తానని పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మిగతా2 లో..

# తెలంగాణ ఉద్యమంలో కవులు,కళాకారుల పాత్ర గణనీయం

(మొదటి పేజీ తరువాయి)





మరో తరానికి అందించే వారధులు కవులు,కళాకారులే నన్నారు.తనకు కళాకారులంటే ఎనలేని గౌరవమని, అందుకే కళాకారులను ప్రోత్సహించేందుకై ఎన్నో కార్యక్రమాలను నిర్వహించానన్నారు. గోదావరిఖనిలో కళాభవన్ నిర్మాణం కోసం తీవ్ర కృషి చేశానని,అయితే కాంట్రాక్టర్ మృతితో నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందన్నారు.అయినప్పటికీ శాశ్వత నిర్మాణం పూర్తయేంతవరకు తాత్కాలిక వేదిక కోసం 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశానన్నారు.తనను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కళాకారుల దశాబ్దాల కల కళాభవన్ నిర్మాణంతోపాటు,అర్హులైన వృద్ధ కళాకారులకు పెన్షన్,ఇళ్ల స్థలాలు,గృహలక్ష్మి పథకం వర్తింప చేయడం కోసం అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు.కళాకారుల కాలనీ నిర్మిస్తానన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని,200 రూపాయల పెన్షన్ రూ.2016కు పెంచారని,తిరిగి అధికారంలోకి రాగానే 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుపై సన్న బియ్యం, మహిళలకు సౌభాగ్య లక్ష్మి పేరిట నెలకు 3000 రూపాయల జీవన భృతి వంటి ఎన్నో పథకాలు మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందన్నారు.గనులు మూతపడితే గోదావరిఖనికి మనుగడ ఉండదన్న భయం నుండి భవిష్యత్ కల్పించడానికి గోదావరిఖని లో మెడికల్ కళాశాల,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కళాకారులు తన గెలుపుకు సహకరించాలని,తాను గెలిస్తే మంత్రి కేటీఆర్ రామగుండం నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిటి స్వామి,పిఎస్ అమరేందర్,తానిపర్తి గోపాలరావు, వంగ శ్రీనివాస్ గౌడ్,నారాయణదాసు మారుతి, ముప్పిడి సత్యప్రసాద్,కళా సంస్థల బాధ్యులు దామెర శంకర్,మేజిక్ రాజా,సంకె రాజేష్,సోగాల వెంకటి, కుమార్ పటేల్,కుమార్ యాదవ్,సర్వేష్,సందీప్, గాజుల రమేష్,విజయ్,గురుమూర్తి,కోమలత,వర్షిణితో పాటు అధికసంఖ్యలో కళాకారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సరిహద్దు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో సహకారం అందించాలి...

**ఖమ్మం/ తల్లాడ(అక్షరంన్యూస్):** స్వేచ్ఛ న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు సరిహద్దు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో సహకారం అందించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.టి.ఆర్., ఏలూరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లి ఎన్నికలకు ఈ నెల 3న గెజిట్ నోటిఫికేషన్ విడుదలయి నామినేషన్లు పది వరకు స్వీకరించబడుచున్నాయని అన్నారు. ఈ నెల 30 పోలింగ్ చేపట్టబడునని ఆయన తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రలోభాలను నియంత్రించి ఓటర్లు స్వేచ్ఛగా న్యాయబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపడ్తున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలోని సత్తుపత్లి నియోజకవర్గం, ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా, సత్తుపల్లి, మధిర, పాలేరు నియోజకవర్గాలు ఎన్‌టిఆర్ జిల్లాతో సరిహద్దులు కలిగి ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉండడంతో సరిహద్దు రాష్ట్రంలో నిల్వలు వుంచి అక్కడి నుండి తరిలించే నగదు, మద్యం తరలించే అవకాశాలు ఉన్నాయన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని వేర్‌హౌస్‌లు, గోడౌన్‌లు, ఫంక్షన్ హాల్లలో తణిఖీలు చేపట్టి నిల్వలపై చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు మండలాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. అనుమానిత బ్యాంకు లావాదేవీలు, ఒక ఖాతా నుండి ఒకేరోజు పదికంటే ఎక్కువ ఖాతాలకు యుపిఐ ద్వారా నగదు బదిలీ, బల్క్ మొత్తంలో నగదుడ్రా పర్యవేక్షణ చేసి చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు గ్రామాల ప్రజలకు సి విజిల్ యాప్‌పై అవగాహన కల్గించి విస్తృత ప్రచారం ద్వారా చ్కైతన్యన తేవాలన్నారు.

సమావేశంలో ఖమ్మం పోలీసు కమీషనర్ విష్ణు యస్. వారియర్ మాట్లాడుతూ, అంతర్‌రాష్ట్ర జిల్లాల సమన్వయం కొరకు, ఎన్నికలలో డబ్బు, మద్యం నియంత్రణకు చర్యలకై సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాకు 266 కిలోమీటర్ల నిడివితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏలూరు, ఎన్‌టిఆర్ జిల్లాల సరిహద్దు ఉందన్నారు. 12 మేజర్ రహదారులపై చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు 24 గంటలు నిరంతర నిఘా పెట్టినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్ర జిల్లాల అధికారులు అవసరం దృష్ట్యా ఎక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలో చేసి 24 గంటల నిఘా ఉంచాలన్నారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు సరిహద్దు గ్రామాల్లో పెట్రోలింగ్ చేపట్టాలని, అనుమానిత చర్యలు సోషల్ మీడియాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వెంటనే చర్యలు తీసుకోవాలనా ఆయన అన్నారు. సరిహద్దు రాష్ట్రాల అధికారులు ఒకరినొకరు తమ కాంటాక్ట్ నెంబర్లు ఇచ్చిపుచ్చుకొని అప్రమత్తంగా విదులు నిర్వర్తించాలన్నారు. సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఆ%శీ%ధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు, ఏఎస్ఆర్, చత్తిస్‌ఫఘడ్‌లోని సుఖుమా జిల్లాల సరిహద్దులు ఉన్నాయన్నారు. మద్యం రవాణాపై గట్టి నిఘా పెట్టాలన్నారు. అక్రమ మద్యం చాలా తక్కువ సీజ్ అవుతున్నట్లు దీనిపై గట్టి నిఘా పెట్టాలన్నారు. సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ, చెక్‌పోస్టులలో తణిఖీల డాటా ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తున్నట్లు తణిఖీలు సీరియస్‌గా చేపట్టాలన్నారు.

సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు మాట్లాడుతూ, సరిహద్దు జిల్లాల సహకారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఎస్‌టిలు ఏర్పాటు చేసి వాటికి తగినంత సిబ్బందిని నియమించి, ఏ రోజు సీజింగ్ వివరాలు ఆరోజు సమాచారం ఇస్తామన్నారు. యూపిఐ లావాదేవీలు, బ్యాంక్ లావాదేవిలు పర్యవేక్షణ చేస్తామన్నారు. సమస్యాత్మక రహదారులపై టిమ్‌లను ఏర్పాటు చేస్తామని, బాద్యతాయుతంగా నిబద్దతతో విధులు చేపట్టి సహకరిస్తామని అన్నారు. సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా డిసిపి అజిత మాట్లాడుతూ, జిల్లాలో 12 ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసామన్నారు. తెలంగాణాతో ఉన్న 239 కి.మి సరిహద్దులో 9 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. 8 వందలకు పైగా వ్యక్తులను బ్కెండోవర్ చేశామన్నారు. అంతర్ జిల్లాల అధికారులతో 20 కి పైగా సమావేశాలు నిర్వహించి అక్రమ మద్యం అదుపుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ఏలూరు జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ, తెలంగాణతో ఏలూరు జిల్లాకు 11 సరిహద్దు గ్రామాలు ఉన్నాయన్నారు. 7 చెక్‌పోస్టులు పెట్టి 24 గంటల నిఘా చేపట్టామన్నారు. మద్యం, అనుమానిత నగదు లావాదేవిలపై నిఘా పెడతామన్నారు. ఏరోజుకు ఆరోజు నివేదికలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డి. మదుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అడిషనల్ డిసిపి ప్రసాదరావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాల రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్, బ్యాంకింగ్, కోఆపరేటివ్, అధికారులు పాల్గొన్నారు.

### అభివృద్ధి కులంగా.. సంక్షేమమే మతంగా..

## కేసీఆర్ పరిపాలన

(మొదటి పేజీ తరువాయి)



ఇతర జిల్లాలో కూడా బిఆర్ఎస్ గెలుపు కోసం తిరగవల సి వస్తుందని ప్రజలు ఎవరు కూడా అపోహ వద్దని మీ అందరిపై విశ్వాసం ఉందని సిరిసిల్ల అభివృద్ధి ఎలా జరిగిందో మీ అందరికీ తెలుసన్నారు. ఇటీవల జరుగుతున్న ప్రపంచ వరల్డ్ కప్ లో విరాట్ కోహ్లి సెంచరీ కొట్టినట్లు రాష్ట్రంలో 100 సీట్లు సాధిద్దామని ప్రజలను ఉత్తేజపరిచారు. నూటికి నూరు శాతం మెజార్టీ సాధిద్దామని పిలుపునిచ్చారు.

**100 రూపాయల నోటుతో కేసీఆర్ ను పోల్చుతూ...**

మనం జేబులో 100 రూపాయలు పెట్టుకుని రహదారి వెంట పోతుంటే రోడ్డుపై ఒక రూపాయి దొరికితే వంగి తీసుకుంటే ఏమైతదని సభకు హాజరైన వారిని అడిగారు. వారు జేబులో ఉన్న 100 రూపాయలు కింద పడతాయని చెప్పడంతో.. కెసిఆర్ వంద రూపాయల నోటువంటి వారని ఎవరో చెప్పనవసరం లేదన్నారు. అలాంటి వాటికి ఆశపడితే చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమవుతా మన్నారు. ఒక కుటుంబంలోని నలుగురు ఉంటే నాలుగు పంచాయతీలు ఉంటా యని పార్టీ అన్నప్పుడు వ్యక్తిగత పంచాయతీలు చిన్నచిన్న లోసగులు ఉండే ఉంటాయని చెప్పుకొచ్చారు. కేసీఆర్ సారుపై ఒక సంస్థ సర్వేలో ముఖ్యమంత్రి కేసీఆర్ పై అలక ఉన్న, గులుగుడు గులుగుడే ఓట్లు గుద్దుడు గుద్దుడే అని ప్రజలు చెప్పడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సిరిసిల్లలో జైత్ర యాత్ర కొనసాగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,రైతు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య , సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ, బి.ఆర్. ఎస్ సిరిసిల్ల టౌన్ అధ్యక్షుడు జిందం చక్రపాణి, దరువు ఎలన్న తదితరులు పాల్గొన్నారు.

## మీ వద్దకే అధికారులు...
## అక్కడిక్కడే సమస్యలు పరిష్కారం..

(మొదటి పేజీ తరువాయి)



మండలంలోని రావిచెట్టు తండా, పడమటి తండా, హైదర్ సాయి పేట, జల్లేపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ ... కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ... ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల పర్యటనకు విచ్చేసిన పొంగులేటికి ప్రతి గ్రామంలోనూ ఘనస్వాగతం లభించింది. ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంలో పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక బాగుపడింది ఒక కల్వకుంట్ల కుటుంబం మాత్రమేనని విమర్శించారు. ఆ కుటుంబానికి వారి బంధువులకు మాత్రమే న్యాయం చేకూరిందని ఆరోపించారు. కొడుకు, కూతురు, అల్లుడు ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన సన్నిహితులే ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగారన్నారు. అవినీతి బీఆర్ఎస్ను ఇంటికి సాగనంపి... మీ సమస్యలన్నింటికీ మోక్షం కలిగించే ఇందిరమ్మ రాజ్యనికి ప్రజలంతా ఓట్లు వేసి దీవించాలని కోరారు. గెలిచాక కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో పాటు ఇంకా అనేక రకాల పథకాలను ప్రజలు దరిచేరుస్తామని హామీ ఇచ్చారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధి కూడా కాంగ్రెస్ హాయంలోనే జరిగిందనే విషయాన్ని మరోమారు గుర్తు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ పార్టీ, ఇతర పార్టీలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, బెల్లం శ్రీను, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్ తదితరులున్నారు.

**100కు పైగా కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక..**

కూసుమంచి : మండలంలోని గైగోళ్లపల్లి, చింతలతండా గ్రామాలకు చెందిన 100కు పైగా కుటుంబాలు బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. వీరికి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా చేరిన వారికి పొంగులేటి హామీ ఇచ్చారు. వీరంతా మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

## సోషల్ మీడియా, వెబ్సైట్ లలో ఎన్నికల ప్రచారానికి అనుమతి తీసుకోవాలి

**- సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణకేంద్రం నోడల్ అధికారి డాక్టర్ వి. రవీందర్ రెడ్డి**

**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -06 అక్షరం న్యూస్:** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, వాట్స్ యాప్, యూట్యూబ్, ట్విట్టర్, తదితర సామాజిక మాధ్యమాలలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి అనుమతి తీసుకొని ప్రచారం చేయాలని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నోడల్ అధికారి డాక్టర్ వి. రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుండి జిల్లా యంత్రాంగం ఎప్పటి కప్పుడు ఇంటర్నెట్ బేస్డ్ మీడియాలో, వెబ్సైట్లో, సోషల్ మీడియాలలో వచ్చే ఎన్నికల ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్లు, అనుమతి లేకుండా సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారం చేయరాదని, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటా మని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నోడల్ అధికారి డాక్టర్ వి. రవీందర్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## నకిలీ మద్యం అరికట్టండిలా....

**- అందుబాటులోకి వెరిట్ యాప్**

**- జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్. మహిపాల్ రెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 6 అక్షరం న్యూస్:** నకిలీ మద్యాన్ని అరికట్టడానికి ఎక్సైజ్ శాఖ కొత్తగా ఒక యాప్ ను తీసుకొచ్చిందని, ఈ యాప్ ద్వారా నకిలీ మద్యం విక్రయాలు నియంత్రించడానికి వీలవుతుందని తెలిపారు. ఆండ్రాయిడ్, ఐఫోన్లలో వెరిట్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. యాప్ ఆధారంగాఫోన్ ద్వారా మద్యం సీసాపై ఉన్న బార్ కోడ్ ను స్కాన్ చేస్తే అది ఎక్కడ తయారైంది, తయారీ కోడ్, తయారైన తేదీ,డిపో లొకేషన్, అమ్మకం జరిగిన ప్రాంతం, మద్యం దుకాణం పేరు, ధర... తదితర వివరాలన్నీ తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.బార్ కోడ్ స్కాన్ ద్వారా వివరాలు రాకపోయిన, మద్యం సీసాపై బార్ కోడ్ లేకపోయిన టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసిఫిర్యాదు చేయాలన్నారు. అక్రమ మద్యం నిల్వలపై ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నంబరు “1800-425-2523”రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి, నకిలీ మద్యం మరియు ఇతరరాష్ట్రాల మద్యం నిల్వ చేసే ఆస్కారం ఉంది. వీటిని నియంత్రించేందుకు ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నంబరుకు “1800-425-2523” అందుబాటులోకి తెచ్చింది. ఎక్సైజ్ కు సంబంధించిన నేరాల సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్‌చేసి ఫిర్యాదు చేసిన వెంటనే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మైనార్టీలు బీఆర్ఎస్ మాయమాటలు నమ్మొద్దు




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 6 అక్షరం న్యూస్:** ముస్లిం మైనారిటీలు బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి మోసపోద్దని, ఈసారి ఆపార్టీకి ఓట్లు వేయొద్దని కాంగ్రెస్ అనుబంధ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ కోరారు. ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు ఇచ్చిన హామీ 12శాతం రిజర్వేషన్లు ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. పెద్దపల్లిలో ఉర్దూ మీడియం డిగ్రీ కళాశాల కోసం స్థానిక ఎమ్మెల్యేకు ఎన్నో సార్లు విన్నవించినా పరిష్కారం కాలేదన్నారు. బీ ఆర్ ఎస్ పాలనలో ఒక్క ఉర్దూ మీడియం పాఠశాలకు పక్కా భవనాలు నిర్మించలేదని, కేవలం ముస్లింలను మభ్యపెట్టేందుకు హామీలిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో ఎంతమందికి ముస్లిం బంధు ఇచ్చారో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింలను మరోమారు మోసం చేసేందుకే ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ వస్తున్నారని, ఆయన సమావేశాన్ని ముస్లింలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మసూద్, నదీం, ఆరిఫ్, సాజిద్, ఫసి, అబ్బు, జహీర్, చోటు, వకీల్, ఇమ్రోజ్, సయిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

**- నేడు పెద్దపల్లికి సీఎం కేసీఆర్ రాక**

**- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 06 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో నేడు జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి కోరారు సోమవారం పెద్దపెల్లి నియోజకవర్గం ఇంచార్జ్ రవీందర్ సింగ్ తో కలిసి సభ ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మంగళవారం పెద్దపల్లికి రానున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు స్వాగతం పలుకుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున స్వాగత తోరణాలు ఏర్పాటు చేశామన్నారు పట్టణం గులాబీ మయంగా మారిందని పెద్ద ఎత్తున రాజీవ్ రహదారిపై హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని జూనియర్ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు నియోజకవర్గం లోని అన్ని మండలాల నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ కోసం పెద్దపల్లికి తరలించేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని జూనియర్ కాలేజీ మైదానంలో ఏర్పాట్లను పట్టణ అలంకరణ పనులను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పర్యవేక్షించడం జరిగిందన్నారు నియోజకవర్గంలోని ప్రజలు తెలంగాణ ప్రదాత సీఎం కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దాసరి కోరారు సీఎం కేసీఆర్ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు వేలాదిగా తరలివచ్చి ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ రవీందర్ సింగ్ టిఆర్ఎస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు రాజకుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా శ్వాస ఉన్నంతవరకు కేబుల్ టివి ఆపరేటర్లకు అండగా ఉంటా..





**- అండగా నిలవండి.**

**- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.**

**- రామగుండం శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 6/ అక్షరం న్యూస్:** నా శ్వాస ఉన్నంతవరకు కేబుల్ టివి ఆపరేటర్లకు అండగా ఉంటా...కేబుల్ టీవీ రంగం తమకు అన్నం పెట్టే తల్లి లాంటిదని ఈ రంగం ద్వారానే రాజకీయా ల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేసే అవకాశం కలిగిందని రామగుండం నియోజకవర్గం లోని కేబుల్ టీవీ అసోసియేషన్కు తాము ఎల్లప్పుడూ వెన్నంటే ఉండి వారికి సహాయసహకారాలు అందిస్తున్నామని ఎన్నికల్లో ఆపరేటర్స్ అందరూ తమకు మద్దతుగా ఉండి కారు గుర్తుకు ఓటు వేసేలా కృషిచేయాలని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ కోరారు.సోమవారం మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో రామగుండం నియోజకవర్గ కేబుల్ టివి అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతి సందర్భంలో రామగుండం నియోజకవర్గంలోని కేబుల్ టీవీ ఆపరేటర్లు అండగా నిలిచారని అన్నారు.

కేబుల్ టీవీ ఆపరేటర్ లకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల్లో మొదటి ప్రాధాన్యతను కల్పిస్తామని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఫోల్ టాక్స్ ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. కేబుల్ టీవీ ఆపరేటర్లకు ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యేలా చూస్తానని అన్నారు.చిన్న తరహా పరిశ్రమలు వ్యాపారాలు చేసుకునే వారికి బ్యాంకు ద్వారా లోన్ సౌకర్యం ఐఎంఏ ద్వారా హెల్త్ కార్డులను ప్రతి కేబుల్ టీవీ ఆపరేటర్ కి ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తానని చెప్పారు.రామగుండం నియోజకవర్గం లోని కేబుల్ ఆపరేటర్ల కు ఎలాంటి శుభకార్యాలు అయినా నిర్వహించేందుకు వీలుగా తమ విశ్వం కమ్యూనిటీ హాల్ లో ఉచితంగా అందిస్తామని,పేద కేబుల్ టీవీ ఆపరేటర్లకు తమవంతుగా సహకారం అందిస్తామన్నారు.ఎన్నికల్లో కేబుల్ టీవీ ఆపరేటర్లు



తమకు అండగా నిలవాలని ప్రతి ఇంటికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ను వివరించాలని కారు గుర్తుకు ఓటు వేసేలా కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోరామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,నాయకులు కౌశిక హరి,కేబుల్ టీవీ అసోసియేషన్ అధ్యక్షుడు మంథని సంపత్ కుమార్,కార్పోరేటర్లు ఇంజపురి పులిందర్, దాతు శ్రీనివాస్,బాల రాజ్ కుమార్,మీసాల సతీష్, గౌస్ పాషా,ఉప్పు రాజు,జె.వి. రాజు,స్టాలిన్ గౌడ్,ఎడ్ల శీను,కాల్వ శ్రీనివాస్,కొమురయ్య,మధుకర్ రెడ్డి,బంధే నాగభూషణం గౌడ్,గుంపుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

- మంథనిలో మారుతున్న సమీకరణాలు
- రోజు రోజుకు పెరుగుతున్న గులాబీదళం
- పుట్ట మధూకర్‌కు మద్దతుగా నిలుస్తున్న వైనం
- ముత్తారం మండల కేంద్రం నుంచి 50 మంది యువకులు భీఆర్ఎస్ లో చేరిక



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 6 అక్షరం న్యూస్:** బీఆర్ఎస్ పార్టీలో రోజురోజుకు చేరికల పర్వం కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ బీజేపీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మంథని నియోజకవర్గంలోని తూర్పు మండలాలతో పాటు రామగిరి,కమాన్‌పూర్, మహాదేవపూర్, కాటారం,ముత్తారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ గూటికి చేరుతుండటంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. గత వారం రోజులుగా తూర్పు ప్రాంతంలోనే కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలిచే కాటారం మండలం నుంచి బారీగా చేరికలు జరుగుతున్నాయి. దీంతో రోజురోజుకు మంథనినియోజకవర్గంలో గులాబీ సైన్యం పెరిగిపోతుంది. బారీ చేరికలతో కారు స్పీడ్‌కు కాంగ్రెస్ బేజారవుతుందని పలువురు మేదావులు పేర్కొంటున్నారు. తాగా మంథని పట్టణంలోని రాజగృహాలో పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ గూటికి చేరారు. ముత్తారం మండల కేంద్రం నుంచి 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి రావడం జరిగిందని, అభివృద్ధి, సేవ చేసే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపు కోసం పనిచేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# మేజిక్‌లో హరికి బహుమతి-'జాదూరత్న' అవార్డు ప్రదానం




**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 5/ అక్షరం న్యూస్:** గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం ఏపీ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 39వ ఇంద్రజాల మహోత్సవం 'అమరావతి మేజిక్ ఫెస్టివల్' లో నిర్వహించిన వన్ మినిట్ మేజిక్ కాంపిటీషన్స్ లో గోదావరిఖనికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ హరి బహుమతి సాధించారు. కార్యక్రమ నిర్వాహకులు, హాజరైన అతిధులు హరికి బహుమతితోపాటు సుదీర్ఘకాలంపాటు ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్నందుకుగాను 'జాదూరత్న' అవార్డు నిచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జేవిఆర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎల్ ప్రసాద్, ఉభయ తెలుగు రాష్ట్రాల సీనియర్ ఇంద్రజాలికులు బోస్, ఎస్.మనోహర్, మద్రి రమేష్, అలీ, ప్రదీప్ రంగ్రేజ్, ఎన్ఆర్ కరెంట్, శ్రీనివాస రెడ్డి, ఎస్.మల్లేశం, విజయ్ కుమార్ తో పాటు దాదాపు రెండు వందల మంది మెజీషియన్లు పాల్గొన్నారు. కాగా హరి బహుమతి, జాదూరత్న అవార్డును అందుకోవడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మేజిక్ రాజా, ప్రధాన కార్యదర్శి యతిరాజ్ కాస, నరేన్, దశరథం, బండి శంకర్, రత్నాకర్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, గోదావరి కళా సంఘాల సమాఖ్య, నియర్ అండ్ డియర్ సభ్యులు తానిపర్తి గోపాలరావు, వంగ శ్రీనివాస్, దయానంద్ గాంధీ, పి.ఎస్ అమరేందర్, సిహెచ్ ఉపేందర్, దామెర శంకర్, కనకం రమణయ్య, చంద్రపాల్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రపంచం మెచ్చిన నాయకుడు కేసీఆర్..

- రైతులకు అండగా కేసీఆర్...
- రైతు బంధు ఒక చరిత్ర...
- మదన్‌లాల్‌ను మంచి మెజార్టీతో గెలిపించాలి..
- తనికెళ్ల తదితర గ్రామాల్లో మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఎంపీ నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం



**ఖమ్మం / వైరా, కొణిజర్ల నవంబర్ 6 (అక్షరంన్యూస్):** ప్రపంచంలో రైతుల గురించి కేసీఆర్ ఆలోచించినంతగా ఏ నాయకుడు ఆలోచించలేదు... కేసీఆర్ రైతులకు అండగా ఉండి రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్ వంటి రైతు పధకాలు ప్రవేశపెట్టి, వారిని అన్ని విధాలా ఆదుకున్నారని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. వైరా అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఈరోజు తనికెళ్ల , తదితర గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో నామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ రైతు బిడ్డగా చిన్నప్పటి నుంచి రైతు కష్టాలు చూశాను ..కాంగ్రెస్ పాలనలో రైతులు గురించి పట్టించుకోలేదు.. ఎన్నో కష్టాలు పడ్డారు.. పెట్టుబడులు లేక ఆత్మహత్య లు చేసుకున్నారు... కేసీఆర్ వచ్చిన తర్వాత రైతుకు అండగా ఉండడం వల్ల రైతులు ఆనందంగా ఉన్నారని నామ అన్నారు. రైతు బంధు కింద ఇప్పటివరకు రూ.73 వేల కోట్ల ను వారి ఖాతాల్లో జమ చేయడం ఒక చరిత్ర అన్నారు. కేసీఆర్ అడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మీ పథకం పెట్టి, వారికి అన్ని విధాలా అండగా నిలిచారని అన్నారు. ఇప్పుడొొచ్చి కాంగ్రెస్ చెప్పే ఆరు గ్యారంటీలు మోసపు మాటలన్నారు. ఇన్నేళ్లు ఎటు పోయారని అన్నారు. కాంగ్రెస్ చెప్పే మోసపు మాటలు నమ్మొద్దన్నారు. మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించాలని నామ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### ఖమ్మం ఆత్మీయ సమావేశంలో నామ...

ఖమ్మం మిర్చి మార్కెట్ లోని కోల్డ్ స్టోరేజీలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ మెంతుల శ్రీశైలం నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎంపీ నామ పాల్గొని మాట్లాడారు . పువ్వాడను మంచి మెజార్టీతో గెలిపించాలని వ్యాపార వర్గాలను, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులను నామ కోరారు. వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

## దాసరి గెలుపు కోసం 6వ వార్డులో ప్రచారం



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 6 అక్షరం న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి గెలుపు కొరకు 6వ వార్డ్ కౌన్సిలర్ పెద్ది గీతాంజలి వెంకటేష్ దండం పెట్టి ఓటు అడిగారు. అభివృద్ధి ప్రదాత దాసరి గెలపించాలని వారు కోరారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా 2024 వాసవి క్లబ్ 106A డిస్టిక్ గవర్నర్ గా ప్రమాణ స్వీకారం..

- విఎన్ గోల్డెన్ స్టార్ కెసిజి ఎఫ్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ దంపతులకు సన్మానం...




**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)ఖమ్మం :** వాసవి క్లబ్ 2023 గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు డిస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ ఇరుకుల రామకృష్ణ అబ్జర్వర్ గా ఇంటర్నేషనల్ డైరెక్టర్ కోటగిరి రామకృష్ణ లు హాజరయ్యారు . డిస్కాన్ లో ఎలక్షన్ ఆఫీసర్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఇమిడియెట్లీ ఫాస్ట్ గవర్నర్ ఎర్రం సుజాత 2024 గవర్నర్గ అనౌన్స్ చేయడం జరిగినది ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లాలకు 2024 వాసవి క్లబ్ 106A డిస్టిక్ గవర్నర్ గా విఎన్ గోల్డెన్ స్టార్ కెసిజి ఎఫ్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు . అనంతరం వచ్చిన అతిథులు శ్రీనివాస్ దంపతులను ఘనంగా శాలువా తో సత్కరించి అభినందించారు .

## సమన్వయంతో పని చేసి అభ్యర్థిని గెలిపించుకోవాలి

-కర్ణాటక ఎమ్మెల్యే సోమేష్



**రాజన్న సిరిసిల్ల జిల్లా/వీర్నపల్లి మండల/ నవంబర్ 06(అక్షరం న్యూస్):**కేంద్రంలో భారతీయు జనతా పార్టీ మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కర్ణాటక ఎమ్మెల్యే సోమేష్ మండలంలోని పార్టీ కార్యకర్తలకు బూత్ అధ్యక్షులకు శక్తి కేంద్రం ఇంచార్జిలకు కార్యకర్తలం తా సమన్వయంతో ఉంటూ, మోడీ పథకాలన్నిటికీ క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లి ఓటర్లను అభ్యర్థించి బీజేపీ అభ్యర్థిని గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు.ఎన్నికల వేళ అందరూ సమన్వయంతో పని చేసి తమ అభ్యర్థిని గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు పర్శరాములు రాజాసింగ్ ఫుల్ టైమర్ వినాయక రావు ,ఓబిసి మండల అధ్యక్షుడు తిరుపతి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు ప్రకాష్ నాయక్, జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బండారి మహేష్,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పిట్ల నాగరాజు,రాజు , శ్రీనివాస్ ,రాజు ,లక్పతి ,సుమన్, రవీందర్, నాగరాజు, శ్రావణ్, మాజీ మండల అధ్యక్షుడు బోడ మల్లేశం, లింబద్రి ,దిశా కమిటీ మెంబర్ బట్టు పీరియ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా గోషాలకు గ్రాసం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 6, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని శ్రీ ధర్మశాస్త్ర గోశాల గోవులకు గ్రాసం నిమిత్తం పూసాల వాస్తవ్యులు, పూసాల సువర్ణ-రాజ్ కుమార్ కూతురు పూసాల సహస్ర పుట్టినరోజు సందర్భంగా తవుడు, తో పాటు గో వైద్యానికి నగదు ను సోమవారం రోజు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమార్తె సహస్ర గోశాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య,భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. దాతకు గోశాల ఫౌండేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపే మనందరి లక్ష్యం



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 6/ అక్షరం న్యూస్:** రామగుండం లో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ని గెలుపు లక్ష్యంగా పనిచేయాలనీ బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మూల విజయ రెడ్డి అన్నారు. స్థానిక లక్ష్మి నగర్ లో పట్టణ కమిటి పరిధి బిఆర్ఎస్ మహిళ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేసి బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి చందర్ అన్న ని అత్యధిక మెజారిటీ తో గెలిచేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ గనముక్కుల మహలక్ష్మి నూతి తిరుపతి నడిపెల్లి అభిషేక్ మురళీధర్ రావు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికల పరంపర..

- బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపిలో చేరిక.
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి.




**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 06, అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గంలో బిజెపి పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది. సోమవారం రోజు పరకాల మండలం మల్లకపేట గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పట్టణ బిజెపి కార్యాలయంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి బిజెపి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరిని బిజెపి వైపు ఆకర్షించే విధంగా ఉన్నాయని అన్నారు. బిజెపి పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి బిసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, మల్లకపేట శక్తి కేంద్ర అధ్యక్షులు దుమాల నగేష్, బూత్ అధ్యక్షులు డేంగు నవీన్, సంఘం రామకృష్ణ, బుర్రి రాజు, బుల్లి కొండ జశ్వంత్, బొజ్జం తిరుపతి తదితరులు పాల్గొన్నవారు.

# సమాజహితులంతా కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు

- సమాజ సేవకుడు కౌటం బాబు బీఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషకరం.
- నిరుపెదలకు కుడు,గూడు అందేలా కృషి చెస్తా.
- ప్రజలు అందరూ దీవించండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి. రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 4/ అక్షరం న్యూస్:** సమాజహితులు...సమాజసేవకులు... మేధావులంతా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శ్రీ ధర్మశాస్త్ర నిత్య అన్నదాన వేదికను ఏర్పాటు చేసి గత 17 సంవత్సరాలగా ఎంతో మంది అనార్థుల ఆకలి తీరుస్తూ నిరుపేదలకు నీడనిస్తూసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదిక వ్యవస్థాపక వ్యవస్థాపకులు సమాజసేవకులు కౌటం బాబు బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరడం చాలా సంతోషకరం గా ఉందని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమాజసేవకులు కౌటం బాబు తో పాటు మరో 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరిక కార్యక్రమం లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో పాటు బీ.ఆర్.ఎస్ ఎన్నికలు ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. పార్టిలో చేరిన వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత 17 సంవత్సరాలుగా సేవా రంగాన్ని ఎన్నుకొని శ్రీధర్మశాస్త్రనిత్యఅన్నదాన వేదికను ఎర్పాటు చేసి ఎంతోమంది అభాగ్యులకు ఆసరగా అండగా నిలుస్తూ ఈ ప్రాంతంలో సమాజసేవకులు గా మంచి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్న కౌటం బాబు బీ.ఆర్ఎస్ పార్టీలో చేరడం ఈ పారిశ్రామిక ప్రాంతంలో చరిత్రలో రాసుకునే రోజని అన్నారు. పార్టీలకు అతీతంగా గత 20 సంవత్సరాలుగా ఉంటున్నా ఆయన రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలవాలని రాష్ట్రంలో కెసిఆర్ మూడోసారి ముచ్చటగా సీఎం కావాలని పార్టీలో రావడం అనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో సంపదను పెంచూ పేదలకు పంచున్న నినాదంతో రాష్ట్రం లోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తూ పేదల కళ్లల్లో అనందం నింపుతున్న ఘనత సిఎం కేసీఆర్దన్నారు. రామగుండం నియోజకవర్గంలో పేదలకు కూడు గూడు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని చెప్పారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలందరూ దివించి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమం లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కో అప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి బీ.ఆర్.ఎస్ నాయకులు నడిపెల్లి మురలీధర్ మాదాసు రామమూర్తి అడ్డాల రామస్వామి జే.వి.రాజు కుదుదుల శ్రీనివాస్ అమరేందర్ రావు ఇనుముల సత్యం ఆడప శ్రీనివాస్ చల్లగురుగుల మెగిళి చల్లా రవీందర్ రెడ్డి వడ్డెపల్లి శంకర్ హమీద్ బుధార్థి శ్రీనివాస్ దొమ్మేటి వాసు గోవర్ధన్ వడ్డెపల్లి క్రాంతి లక్ష్మన్ సదానందం మహేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మరిచిన పాలకులను ఓడిద్దాం..

- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం/ వైరా నవంబర్ 6 (అక్షరంన్యూస్) వైరా :** నవంబరు 30న జరగనున్న ఎన్నికల్లో ప్రజలను మరిచిన పాలకులను ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ దేశ రాజకీయాలు, స్థానిక పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్తో ఒప్పందంతో ఈ ఎన్నికల్లో బరిలో దిగనుందని ఆయన తెలిపారు. వైరా నియోజక వర్గ భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశం సోమవారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో యమాల గోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఒక భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బిఆర్ఎస్ ఏకపక్ష విధానాల పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని విద్యా, ఉపాధి రంగాలను పూర్తిగా విస్మరించారని ఆయన తెలిపారు. పేపర్ లీకేజీలు, కాళేశ్వరం తదితర వ్యవహారాలతో కేసిఆర్ ప్రభుత్వం అప్రతిష్ట మూట కట్టుకుందన్నారు. కేంద్రంలోని బిజెపి విధానాలు దేశ ప్రజాస్వామ్యానికే ముప్పు తెస్తున్న నేపథ్యంలో వామపక్షాలు, ఇతర లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఇండియా పేరుతో దేశ వ్యాప్తంగా ఒక కూటమిగా పని చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో కూడా కలిసి పోటీ చేయాలని సిపిఐ, కాంగ్రెస్ నిర్ణయించుకున్నాయన్నారు.వైరా నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించిన ఆ అభ్యర్థికి మద్దతుగా నిలిచి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైరా నియోజక వర్గ కార్యదర్శి యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి, రావి శివరామకృష్ణ, జాగర్లముడి రంజిత్, కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్రకుమార్, వివిధ మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- రామగుండం ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకొంటి చందర్



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 5/ అక్షరం న్యూస్:** రాష్ట్రంలోని గౌడ కులస్తులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం మార్కండేయ కాలనీ బృందవన్ గార్డెన్స్ లో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గౌడ కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పించడం జరిగిందని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో గౌడ కులస్తులు కోరిన విధంగా 28 గ్రామంలో కల్లమండువాల వద్ద షెడ్ల నిర్మాణానికి రాబోవు కాలంలో ఏర్పాటు చేస్తానని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు ఐదెకరాల భూమిని కేటాయించేందుకు ఎన్నికల తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి భూమి మంజూరు అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ కులాలను కుల సంఘాల పట్టించుకోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సకల కులాల సంక్షేమం జరుగుతుందని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కార్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గౌడ కులస్తులు ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు గౌడ కుల సంఘం నాయకులు కోట రవి గౌడ్ వంగ శ్రీనివాస్ గౌడ్ బాలసాని స్వామి గౌడ్ తోడేటి శంకర్ గౌడ్ పొన్నం విద్యా లక్ష్మణ్ గంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ నాయకత్వంలోనే ప్రతి వర్గానికి న్యాయం



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 6/ అక్షరం న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే అర్హులైన వృద్ధులందరికీ పెన్షన్ తో పాటు, 3వేల రూపాయలకన్నా తక్కువ పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ సింగరేణి కార్మికులకు సైతం ఆసరా పెన్షన్ వర్తించేలా అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్తానని బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం...... మార్కండేయ కాలనిలో రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగిన సీనియర్ సిటిజన్స్ (వృద్ధుల) ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు 75 రూపాయలు, 200 రూపాయలు ఇచ్చిన పెన్షన్ ను మానవీయకోణంలో ఆలోచించిన మన ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 కు పెంచి ఇస్తున్నారన్నారు. తిరిగి అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరం 3016కు పెంచి, ఐదేళ్లలో 5016 రూపాయలు పెన్షన్ అందజేస్తామన్నారు. వృద్ధుల పట్ల ఇంత మానవీయ కోణంలో ఆలోచించిన ముఖ్యమంత్రి దేశంలోనే మరొకరు లేరన్నారు. తెలంగాణ రాకుండా అడ్డుపడ్డ కాంగ్రెస్, టిడిపి, బిజెపి కుట్రలను చేధించి మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలు మనకే కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆకలి చావులు, ఆత్మహత్యలు లేని రాష్ట్రం కోసం, అన్ని వయసుల వారి కోసం, సబ్బండ వర్గాల ప్రజల కోసం, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ని మళ్లీ గెలిపించుకోవడానికి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. తాను గెలిచి తిరిగి అధికారంలోకి రాగానే వృద్ధులకు అవసరమైన కమ్యూనిటీ హాల్, ఇతర అవసరాలు తీరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కార్పోరేటర్ బాల రాజ్ కుమార్ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పి.టి.స్వామి మూల విజయ రెడ్డి అడ్డాల రామస్వామి ముప్పిడి సత్యప్రసాద్ కాల్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు..!

**- దుఃఖంలో కూడా నేత్రాలను దానం చేసిన కుటుంబం.**

**- మృతుడు సింగరేణి ఉద్యోగి.**




**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 4/ అక్షరం న్యూస్:** గోదావరిఖనిలోని కాకతీయ నగర్ కు చెందిన కాటిపెల్లి రాజ్ కుమార్(38) అనే సింగరేణి ఉద్యోగి మరణించినా... ఆయన నేత్రాలు మాత్రం సజీవంగా ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. రాజ్ కుమార్ ను కోల్పోయిన దుఃఖంలో కూడా కుటుంబ సభ్యులు మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి ఆయన నేత్రాలను దానం చేశారు. రాజ్ కుమార్ అనారోగ్య సమస్యలతో శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని కుటుంబ సభ్యులకు12వ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు రవీందర్ కౌన్సెలింగ్ ఇచ్చారు. దింతో ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు గోదావరిఖని జీజీహెచ్ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, ప్రతినిధి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో టెక్నీషియన్ ఆరిఫ్ ద్వారా నేత్రాలను సేకరించి, హైదరాబాద్ లోని వాసన్ ఐ బ్యాంక్ కు తరలించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ కు నివాళులు అర్పించారు. సమస్యలను మనోధైర్యంతో ఎదురుకోవాలని, ఇలా ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. నేత్రదాత తల్లి ప్రమీల, భార్య మహేశ్వరి, అక్కలు, బావలు స్వరూప-యుగేందర్, సరిత-శ్రీనివాస్, అనిత-సురేష్, శ్రీలత-రమేష్ ను నాయకులు బొడ్డు రవీందర్ తోపాటు సదాశయా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు నూక రమేష్, కే.ఎస్.వాసు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తానిపర్తి విజయలక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనోజ్ అగర్వాల్, కమాన్పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి సానా రామకృష్ణ రెడ్డి, శంకర్ తదితరులు అభినందించారు.



# లొంకకేసారంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 06 అక్షరం న్యూస్:**



మండలంలోని లొంకకేసారం గ్రామంలో సోమవారం మంథని ఎమ్మెల్యే గా శ్రీధర్ బాబు ను గెలిపించాలని కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ,రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని ప్రజలకు తెలిపారు . ఆరు గ్యారంటీ లో బాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల రూపాయలు 2500,గ్యాస్ సిలిండర్ 500 రూపాయిలు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు . గృహ జ్యోతి పథకం ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి 5 లక్షలు అందించనున్నట్లు,యువ వికాస పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత పింఛన్ ద్వారా ఆసరా పెన్షన్ 4,000/- రూపాయలకు పెంపు కల్పించనుందని,రైతు బరోసా పథకం ద్వారా రైతులకు రూ.15000, కౌలు రైతులకు రూ .12000 అందించనున్నట్లు ప్రజలకు వివరిస్తూ శ్రీధర్ బాబు ను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి మంథని ఎమ్మెల్యే గా శ్రీధర్ బాబు ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నూరి శ్రీనివాస్, నాంసాని సందీప్,అనవేని శ్రీనివాస్, బొయిని కొమురయ్య, గెల్లు క్రాంతి, బోయిని శ్రీధర్, ఒర్రే కిరణ్ యాదవ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి పెద్దపీట



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 6/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లో మహిళలు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ పెద్దపీట వెస్తున్నరని రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం టిబిజికె ఎస్ కార్యాలయం లో 9 వ డివిజన్ కు చెందిన బిజేపి నాయకురాలు ఆడబత్తుల సూజత తో పాటు మహిళలు కోమురమ్మ పద్మ మల్లమ్మ స్వప్న సరోజ జ్యోతి సూజత సౌజన్య రమ విజయ ఎమ్మెల్యే సమక్షంలో బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం జరుగుతున్న అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ మ్యానిఫెస్టో మహిళలు సంక్షేమానికి పెద్దపీట వేసారని ఎన్నికల్లో మహిళ లోకమంతా కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు.

## నీలిబండ తండా కాంగ్రెస్ యువత బీఆర్ఎస్‌లో చేరిక



**కొడకండ్ల, నవంబర్05(అక్షరం న్యూస్):** నీలిబండ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సిందె రామోజీ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.అనంతరం సిందె రామోజీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యువకులకు కల్పించిన ఉద్యోగ అవకాశాలను గుర్తించి బీఆర్ఎస్ పార్టీలో యువకులు భారీ సంఖ్యలో చేరారని అన్నారు.చేరిన వారిలో గుగులోతు నిఖిల్,సోమన్న,రాదేశ్యామ్, కుమార్,కళ్యాణ్,నితిన్, నరేష్,సోమన్న, శ్రీనివాస్,సోమేశ్ చేరారు.ఈ కార్యక్రమంలో పేరం రాము, వెంకటేశ్వర్ రావు,రాజిరెడ్డి,వెంకట నారాయణ,దూలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీఎస్పీలో చేరిన సిరవేన స్వప్న



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 06 అక్షరం న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో నేడు సిర్పూర్ లో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి సిరవేన స్వప్న ముదిరాజ్ మరియు కొండముది వెంకటేష్ పలువురు నాయకులకు బీఎస్పీ పార్టీలో చేరారు అనంతరం వారు మాట్లాడుతూ బీఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉషని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు వారితో పాటు దాసరి ఉష గారి స్వగృహం నందు ఓదెల మండల ఉపాధ్యక్షులు బోయ సదానందం ఆధ్వర్యంలో రాచర్ల రాజేశం ప్రస్తుత బీ బీఆర్ఎస్ వార్డ్ మెంబర్ బుద్ధి మహేష్ మాజీ వార్డ్ మెంబర్ నూతి సత్యనారాయణ విశ్వబ్రాహ్మణ మాజీ విశ్వబ్రాహ్మణ మాజీ ప్రెసిడెంట్ తదితరులకి కండువా కప్పి దాసరి ఉష పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బీఎస్పి పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షులు బొంకురి దుర్గయ్య ప్రధాన కార్యదర్శి సాతుర్ అనిల్ పల్లె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వార్డు సభ్యుల దారి ఎటువైపు




**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 6 అక్షరం న్యూస్:** మండలంలోని 24 గ్రామపంచాయతీలో ఒక్కో గ్రామపంచాయతీలో 8 నుండి 15 మంది వార్డుసభ్యులు ఉన్నారు ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికలలో వార్డు సభ్యులు కీలకం కానున్నారు ఒక్కో వార్డు సభ్యునికి ఓటర్లు 200 నుంచి 300 వరకు ఉన్నారు అందులో దాదాపుగా సగం మంది వార్డు సభ్యునికి చుట్టాల రూపంలో అక్కలు, బావలు, అన్నలు తమ్ముళ్లు, ఇలా వరుసలతో కూడిన బంధాలు బంధుత్వాలు ఉండడం వలన దాదాపుగా సగం మంది ఓటర్లు వార్డు సభ్యుని గౌరవించి ఓట్లు వేసే అవకాశం ఉన్నది. ఇలాంటి అవకాశం ఉన్న వార్డు సభ్యులను ఏ నాయకుడు తమ వైపు తిప్పుకుంటాడో వారికి విజయం దక్కే అవకాశం ఉంది. వార్డు సభ్యులు సైతం ఏ నాయకుడి వైపు వెళ్ళాలో డైలమాలో ఉన్నారు. పెద్దపల్లి లో గెలిచే అభ్యర్థి వైపు ఉంటే వచ్చే ఐదు సంవత్సరాలలో వార్డులను, గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చు అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. వార్డు సభ్యులు ఏ నాయకుడికి అయితే సపోర్ట్ చేస్తారో ఆ నాయకుడు గెలిచే అవకాశం ఉన్నట్లు సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు. ఎవరిని విజయం వరిస్తుందో డిసెంబర్ 3న తెలుస్తుందని మాట్లాడుకుంటున్నారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు గుగులోతు ధర్మ మృతికి సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యే వనమా



**భద్రాద్రిజిల్లా/కొత్తగూడెం/నవంబర్ 6/అక్షరంన్యూస్ :** అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లా సీనియర్ నాయకుడు గుగులోతు ధర్మ పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించి, ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వనమా వెంట చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసుల వెంకట్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, టీబీజీకేస్ నాయకులు ఎండి రజాక్, సత్యనారాయణ (సంపు), పెయింటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**రాజన్న సిరిసిల్లా/ముస్తా బాద్/నవంబర్-06(అక్షరం న్యూస్):** ముస్తా బాద్ మండలం గూడూరు మాజీ సర్పంచ్ పుల్కారి శ్రీనివాస్ బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చీటి వెంకట నర్సింగరావు అక్క రాజ్ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా పార్టీ కండువాతో కేటీఆర్ వారిని పార్టీలోని ఆహ్వానించారు .బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.

# కేంద్ర నిధులతోటే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం

- ధరణి వల్ల రైతులకు ఎలాంటి లాభం లేదు
- ఇండ్లకు రిజిస్ట్రేషన్ ఇప్పించే బాధ్యత నాది
- ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించండి
- సిరిసిల్ల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణిరుద్రమ రెడ్డి





**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్ 6 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డి ప్రచారంలో వేగం పెంచారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రతో సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటు బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా రాణి రుద్రమ రెడ్డి మాట్లా డుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో బిజెపి ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. సోమవారం సిరిసిల్ల బివై నగర్ ప్రచారంలో భాగంగా సిరిసిల్ల ప్రజల సమస్యలపై బిజెపి కార్యకర్తలు, నాయకులు నిరంతరం పోరాటం చేస్తు న్నారని, రాష్ట్రంలో అభివృద్ధి పనులు అన్నిటికీ నిదిలిచ్చేది కేంద్ర ప్రభుత్వమే నని రాణి రుద్రమరెడ్డి అన్నారు.సిసి రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు, రేషన్ బియ్యం, హరి తహారం, మరుగుదొడ్ల నిర్మాణం వీటన్ని టికీ డబ్బులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే నని అన్నారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి పనులు జరిగిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులవల్లే జరుగుతుందని అన్నారు. 40 సంవత్సరాల కింద ఇచ్చిన ఇండ్ల స్థలాలకు కనీసం రిజిస్ట్రేషన్ చేయలేదని అన్నారు. తెలంగాణలో బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం రాగానే ధరణి వెబ్సైట్ పెట్టారని, దీనివల్ల రైతులకు ఇలాంటి మేలు జరగలేదన్నారు . అంతేగాక ఉన్న భూములు పోయాయని అన్నారు. అసైండ్ భూములు, పేదలకు పంచిన భూములు కూడా లాక్కునెందుకు ఈ ధరణి వెబ్సైటును పెట్టారన్నారు. ఒక్కసారి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే ఇండ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటాని రాణిరుద్రమ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, కౌన్సిలర్ బోల్గం నాగరాజు, పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కైలాష్, శ్రీనివాస్, ఎనగంటి నరేష్, కొండ నరేష్, కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లారీలకు టాక్సీ మాఫి చేసిన ఘనత సిఎం కేసీఆర్‌ది.

- లారీ యాజమానుల సంఘాని ఎల్లప్పుడూ అండగా నిలిచాం.
- కారు గుర్తు కు ఓటు వేసి రెండవ సారి ఎమ్మెల్యే గా గెలిపించండి.
- రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 7/ అక్షరం న్యూస్:** రాష్ట్రం లోని లారీలకు టాక్సీ మాఫి చేసిన ఘనత సిఎం కేసీఆర్ దని... లారీ యాజమానుల సంఘానికి తాము ఎల్లప్పుడూ అండగా నిలిచామని ఎన్నికల్లో లారీ యాజమానుల సంఘం సభ్యులంతా తమకు అండగా నిలిచి రెండవ సారి ఎమ్మెల్యే గా గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గంగనగర్ స్వాగత్ గార్డెన్స్ లో లారి యాజమానుల సంఘం సభ్యులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో ఎమ్మెల్యే నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ ప్రాంతంలోని లారీలకు ఆర్.ఎఫ్.సిఎల్లో మెదటగా లోడింగ్ అవకాశం కల్పించామన్నారు. వకిల్పల్లి మైన్ 7 ఎల్.ఇ.పి కు మన నియోజకవర్గం లో లెనప్పటికి మంత్రి ఎంపీ తో మాట్లాడి లోడింగ్ అవకాశం కల్పించామన్నారు. రామగుండం నియోజకవర్గం లో దుర్మార్గమైన రాజకీయాలకు ప్రతిపక్షాలు తెరలేపాయనీ సోషల్ మీడియా వెదికగా దుర్మార్గమైన అసత్య ప్రచారాలు చెస్తు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలను పన్నుతున్నరని అన్నారు. రామగుండం నియోజకవర్గం తాము గెలిచిన త్వరాత ప్రజల కోసం మెడికల్ కళాశాల తీసుకువచ్చమని కారోనా కష్ట కాలంలో ప్రజలకు ధైర్యం గా నిలిచామన్నారు. ఈ ఊరు భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని మీందరు ఆలోచన చేసి మంచిచేసే నాయకునికి మంచి చేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలువాలన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు దాతు శ్రీనివాస్ బాల రాజ్ కుమార్ లారి ఆసోసియేషన్ అధ్యక్షుడు సుధకార్ రెడ్డి నాయకులు భాస్కర్ రెడ్డి మునిందర్ దామోదర్ రెడ్డి బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అడ్డాల రామస్వామి వెగోళపు శ్రీనివాస్ కాల్వ శ్రీనివాస్ తోట వేణు ముప్పిడి సత్యప్రసాద్ జహిద్ పాషా బొబ్బిలి సతీశ్ వెంకటేష్ అయులయ్య తదితరులు పాల్గొన్నారు.?.

# ఇద్దరు అంతర్ జిల్లా సైబర్ నేరగాళ్లు అరెస్ట్

**- జిల్లా ఎస్.పి. అఖిల్ మహాజన్**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-06 (అక్షరం న్యూస్):** బ్యాంక్ రుణాలు,ఆన్లైన్ ఉద్యోగల పేరుతో సైబర్ మోసాలు చేస్తు ఇద్దరు అంతర్ జిల్లా సైబర్ నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ మహాజన్ తెలిపారు. జస్ట్ డయల్ యాప్ ద్వారా రుణాలు అవసరం ఉన్న వారి ఫోన్ నంబర్స్ తీసుకొని సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. నిందుతుల నుండి రు.1,50,000 నగదు, బెలోనా కార్,నాలుగు మొబైల్ ఫోన్స్,05 మొబైల్ సిమ్ కార్డ్స్, ఒక చెక్ బుక్, 3 ఏటీఎం కార్డ్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో వివరాలను జిల్లా ఎస్పీ తెలిపారు.



నల్గొండ జిల్లా, దామాడిచెర్ల మండలం (కొండూరు జానా రరెడ్డి) కాలానికి చెందిన ధనవాత్ రమేష్, వ్యవసాయం చేసుకుం టూ జీవనం కొనసాగిస్తున్నాడని, వ్యవ సాయం వలన వచ్చే డబ్బులు సరిపడక హైద్రాబాద్ లోని హయత్ నగర్ లోని లెక్చరర్ కాలనిలో అద్దెకు ఉంటూ డ్రైవర్ గా పని చేస్తూ వచ్చే డబ్బులు తన జల్సాలకు సరిపడక సులువుగా డబ్బులు సంపాదించి విలాసవంతమైన జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో గతంలో జస్ట్ డయల్ యాప్ లో రిజిస్టర్ చేసుకొని రుణాలు అవసరం ఉన్నవారు సంబంధిత యాప్ లో తనిఖీ చేయగా వారి ఫోన్ నెంబర్ లు తీసుకొని లోన్ అవసరం ఉన్నవారికి , లోన్ రిజెక్ట్ అయిన వారికి సివిల్ స్కోర్ తక్కువ ఉన్నవారి డీటె యిల్స్ జస్ట్ డయల్ ఆప్ ద్వారా తీసుకొని హైదరాబాదులోని ఎస్ బి ఐ మాదాపూర్ బ్రాంచ్ నందు రుణాలు ఇపిస్తానని చెపుతూ, తన గ్రామస్థుడైన ధనవాత్ రాజు హైదరాబాద్ లోని ఎల్ బి నగర్ లో ఉంటూ డ్రైవర్ పని చేస్తూ ఉన్న రాజుతో కలసి వారి దగ్గర ఉన్న నెంబర్లతో లోన్ డబ్బులు అవసరం ఉన్నవారికి ఫోన్ చేసి మోసం చేస్తూ వచ్చిన డబ్బులతో, అదే విధంగా ఉద్యోగాలు ఇప్పిస్తామని, బ్యాంక్ ద్వారా రుణాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తూ వచ్చిన డబ్బులతో గోవా ఇతర రాష్ట్రాలకు వెళుతూ విలాసవంత మైన జీవితం గడుపుతున్నారని తెలిపారు.

**స్టేషన్ లో ఫిర్యాదుతో వెలుగులోకి..**

ధనవాత్ రమేష్,రాజు వారి యొక్క నంబర్స్ ద్వారా రుణాలు అవసరం ఉన్నవాళ్లకు ఫోన్ కాల్ చేయగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పెట్ చెందిన ముక్తవరం పద్మావతికి చేయడంతో, పద్మావతిని రమేష్ ఎస్ బీ ఐ మాదాపూర్ బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ సుధీర్ రెడ్డి అని,రాజు ఎస్ బీ ఐ ఫీల్డ్ ఆఫీసర్ రామ్ రెడ్డి అని పరిచయం చేసుకొని బ్యాంక్ నుండి 26,00,000 లక్షల రూపాయలు రుణం ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి పద్మావతిని నమ్మించి మొదట ప్రాసెసింగ్ ఫీజు, లోన్ లాగిన్ పేమెంట్ కొరకు, ఇన్సూరెన్స్ ఫీ అని అడుగగా ఇలా వివిధ దఫాలుగా పద్మావతి రమేష్ రాజ్ కురుములను నమ్మి మొత్తం రూపాయలు 3,58,795 రూపాయలు రమేష్ యొక్క బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, మిర్యాలగూడ బ్రాంచ్ అకౌంట్ నెంబర్ 52 2 0 1 3 4 8 3 9 0 లింక్ అయి ఉన్న ఫోన్ నెంబర్ కి యూ.పి. ఐ ద్వారా పంపించారు. రమేష్, రాజు లు పలు కేసులలో జైలు జీవితం గడిపి బయటకు వచ్చిన తరువాత డబ్బులు అవసరం పడడంతో పద్మావతికి కాల్ చేసి 22,000 వేల రూపాయలు పంపించమనిఅడుగగా పద్మావతికి రమేష్, రాజ్ ల మీద అనుమానం వచ్చి గంభీరావుపెట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. సి.ఐ శశిధర్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఆర్.ఎస్.ఐ జూనైద్ ,ఎస్.ఐ మహేష్ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయగా పద్మావతిని నమ్మించడానికి ఒక కార్ లో చెక్ బుక్ , 3 ఏ టి ఎం కార్డ్స్,మూడు మొబైల్ తీసుకొని వచ్చే దారిలో లింగన్నపేట్ క్రాస్ రోడ్ వద్ద శనివారం అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెడ్ కలర్ బెలూన్ కార్, లెదర్ బ్యాగ్, 3 ఐసిఐసిఐ బ్యాంక్ చెక్ బుక్, మూడు ఏటీఎం కార్డ్స్, నాలుగు మొబైల్స్,సిమ్ కార్డ్స్,లక్ష ఐబై వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకోని వారిని ఈ రోజు రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ధనవాత్ రమేష్, రాజు ల మీద సైబరాబాద్, అల్వాల్, బేగంపేట గోపాలపురం పిఎస్, మహంకాళి పిఎస్, రాజేంద్రనగర్ పిఎస్, కామారెడ్డి, ఖమ్మం పోలీస్ స్టేషన్ లలో 15 కేసులు నమోదు కగా పలు కేసుల్లో జైలు జీవితం గడిపారు. అంతే కాక ధనవాత్ రమేష్ ఫోన్ నెంబర్ మీద ఎన్ సి ఆర్ పి ప్రోట్రల్ లో దర్యాప్తు చేయగా 19 అమాయక ప్రజల దగ్గర రుణాలు, ఉద్యో గాల పేరిట సుమారు 20 లక్షల వరకు మోసం చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ఈ సమావేశంలో డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ శశిధర్ రెడ్డి, ఎస్.ఐ మహేష్, ఆర్.ఎస్.ఐ జునైద్ సిబ్బంది ఉన్నారు.

# సమాజ సేవలో నిష్ణాతులకు ఆత్మీయ సన్మానం..

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలో ఓ ప్రవేట్ హెూటల్లో ఆత్మీయ బంధువు డాక్టర్ ఎం.ఎస్ న్యూరో సర్జన్ జగదీష్ బాబు ఇటీవలే ఐఎంఏ నిర్వహించిన ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల కార్పొరేటర్ బి జి క్లెమెంట్ అధ్యక్షతన వైఎంసిఏ %డ% యూనిట్ ఆఫ్ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని సన్మాన గ్రహీతలు డాక్టర్ ఎం.ఎస్ న్యూరో సర్జన్ జగదీష్ బాబు , డాక్టర్ టీ.పవన్ ఎంబిబిఎస్ , డాక్టర్ అంబటి విమల ను అభినందించారు . అనంతరం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ వైఎంసిఏ ను ఖమ్మంలో స్థాపించుకొనుటకు బ్రోచర్ ను ఆవిష్కరించారు. వైఎంసిఏ మరియు యూనిట్ ఆఫ్ హెల్పింగ్ హాండ్స్ యొక్క విశిష్టతను మరియు చేస్తున్న సేవలను కొనేయడారు. తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు రత్నాకర్ స్వర్ణకుమారి , డాక్టర్ డి వెంకట్ , కేఎంసి కో ఆప్షన్ మెంబర్ మేరీ జయశీల , సుఖ భోగి కోటేశ్వరరావు , జి ఎల్లయ్య , జెట్టి సుధాకర్ , జి పి వి శేఖర్ బాబు , కందుల ఉపేందర్ , చిలక బత్తిని కనకయ్య , జెపి సత్యానందం , గౌతమి శిల్ప , గుమ్మడి కనకరాజు , పిల్లి విజయ పాల్ , జుగుంట్ల శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు. తదనంతరం





న్యాయవాది పి.శేఖర్ రాజు వందన సమర్పణ తో ముగిసినది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం పేదరికంలో ఉండి చదువుకోలేని విద్యార్థులకు చేయూత మరియు ఆర్థిక పరిస్థితులను బట్టి నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం అని సంస్థ సభ్యులు తెలిపారు.

## బహుజన ఆశీర్వాద సభ దద్దరిల్లడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు వణుకు

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 06 /అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో నేడు 71వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి బీఎస్పీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష హాజరై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ బీఆర్ఎస్, కాంగ్రెస్, ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీని ప్రజలకు వివరిస్తూ బీఎస్పి అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారుఅనంతరం దాసరి ఉష మాట్లాడుతూ కాంగ్రెస్ బీఆర్ఎస్, పాలనలో ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని ఒకసారి బిఎస్పీకి అవకాశం ఇస్తే ఎన్నో మార్పులు చేసి చూపిస్తామన్నారు. నిన్న జరిగిన బహుజన ఆశీర్వాద సభను చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు వణుకు పుట్టింది అన్నారు. పెద్దపల్లి మొత్తం జనసముద్రం తో నింది నీలిమయం చేసిన బహుజన నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కిసాన్ మోర్చా అధ్యక్షుని పరామర్శించిన బిజెపి నాయకులు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 6 అక్షరం న్యూస్:** మండలంలోని ఎదులాపూర్ గ్రామానికి చెందిన శ్రీ వెలుపుల కొమురయ్య ఇటీవల మరణించడం జరిగింది. అతని యొక్క కుమారుడు ఎదులాపూర్ గ్రామ కిసాన్ మోర్చా అధ్యక్షులు అతని యొక్క తండ్రి మరణించినందున బి జెపి నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు చిలు వేరు సంపత్ కుమార్ గారు ప్రధాన కార్యదర్శి తోట శ్రీధర్ గారు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తిరుపతి కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు నల్ల కేశవరెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షులు దిలీప్ భూత్ కమిటి అధ్యక్షులు దండవేనా రమేష్ మరియు పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## తెల్దారుపల్లిలో గడప గడప కి కాంగ్రెస్ ప్రచారం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 6 అక్షరం న్యూస్ :** పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు ను కాంక్షిస్తూ తెల్దారుపల్లి గ్రామంలో తమ్మినేని నవీన్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం చేయడం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే, పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో శ్రీనన్న ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ దాఖలు




**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్ 06 (అక్షరం న్యూస్) :** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ వాసిశివసేన(ఉద్ధవ్ బాల్ ఠాక్రే) పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం రోజున కౌటే గణేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ రాష్ట్ర నాయకులు సుదర్శన్ , అవినాష్,శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## తొమ్మిదిన్నరేళ్ల ప్రగతే లక్ష్యంగా ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార జోరు





**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-06(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ టౌన్ బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్ద%శీ%డి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థి కేటీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మండల.కేంద్రం లోని కెసిఆర్ నగర్ .ఇందిరమ్మ కాలని ,జులొనిగడ్డ లో బీ ఆర్ ఎస్.శ్రేణులు ప్రచారం నిర్వహించారు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో తో గడపగడపకు వెళ్లి ప్ర చారం చేశారు ఈసారి అత్యధిక మెజార్టీతో బీ ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేటీఆర్ ను గెలిపించాలని కోరారు

ఈ కార్యక్రమంలో అన్నం రాజేందర్ రెడ్డి రసమడుగు.సంతోష్ రావు ,గుర్రాల రమేశ్ రెడ్డి ,కనమెని శ్రీనివాస రెడ్డి ,చెవుల మల్లేశ్ ,నర్సియ్య ,మల్లయ్య గాండ్ల,సుమతి ,మట్ట రాణి .,కంచం మంజుల నర్సింలు ,ధబ్బేడ రేణుక ,మెంగని స్వర్ణలత ,బాల్ లక్ష్మి ,నవీన నందు బాలయ్య .గొండయ్య .సుదాకర్ , తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ప్రచారం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్/ నవంబర్ 6 / అక్షరం న్యూస్:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు ఆధ్వర్యంలో తెలంగాణలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఖమ్మం జిల్లా కోర్టులో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీల గురించి లాయర్లకు వివరించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్లు లక్ష్మినారాయణ,చార్లెస్,వెంకటేశ్వర్లు, ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, ఉద్యమ కారుల,షేక్ మస్తాన్,బట్టు రాజేందర్,దాసరి శ్రీనివాస్, సాయి, ప్రణయ్, కామ ప్రభకర్ నరసింహారావు తదితులున్నారు.

# బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి..

**-పరకాల ప్రజలే నా బలం, బలగం...చల్లా ధర్మారెడ్డి..!**

**- తిమ్మాపూర్ గ్రామంలో ప్రచారంలో నిర్వహించిన ఎమ్మెల్యే చల్లా...!!**



**వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 06/అక్షరం న్యూస్ :** పదేండ్ల ప్రస్థానంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలని, తన బలం..బలగం నియోజకవర్గ ప్రజలేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండలం తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచారానికి విచ్చేసిన చల్లా ధర్మారెడ్డి కి పార్టీ శ్రేణులు,ప్రజలు ఘన స్వాగతం పలికారు.అడుగడుగునా పూలవర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులతో కుంకమ దిద్దారు. కోలాటలతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఒక్కొక్కటిగా వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోనే కాకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేది ఒక్క బి.ఆర్.ఎస్. ప్రభుత్వమేనని అన్నారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టోనే కాంగ్రెస్ పార్టీ కాపీ కొట్టిందన్నారు.మీ అందరి సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు.మండలంలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఏర్పాటవుతున్న కంపెనీలలో నియోజకవర్గానికి చెందిన మహిళలకు,యువతకు ఉద్యోగాల నియామకంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి దీవిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని,మీకు అండగా ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## బుధవారం నాటికి జిల్లాలో పూర్తి స్థాయిలో
# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- గన్ని బ్యాగులు, ప్యాడీ క్లీనర్, వెయింగ్ యంత్రాలు మొదలైన మౌళిక వసతులు కల్పించాలి**

**- నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చర్యలు**

**- ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ – 6 అక్షరం న్యూస్:** బుధవారం నాటికి జిల్లాలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయాలని, రైతులందరికీ మద్దతు ధర అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ధాన్యం కొనుగోలు అంశంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం దిగుబడి మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని, ఇప్పటివరకు 57 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ప్రారంభించారని, వరి కోతలు వేగం పెరుగుతున్నందున వెంటనే జిల్లా వ్యాప్తంగా బుధవారం నాటికి పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మౌళిక వసతులు, టార్పాలిన్లు, క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేయాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం 17 లోపు ఉండాలనే అంశాలపై రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.ధాన్యం సరఫరా చేసే సమయంలో వాహనాలు పరిమితికి లోబడి మాత్రమే ధాన్యం నింపాలని, ఓవర్ కెపాసిటీ కావద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్రక్ షీట్ లో జనరేట్ చేయాలని , రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తప్పనిసరిగా టార్పాలిన్లు అవసరమైన మేర ఏర్పాటు చేయాలని, రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన తర్వాత ధాన్యం సంపూర్ణ బాధ్యత కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్ల వద్ద ఉన్న గన్ని బ్యాగుల నాణ్యత పరిశీలించాలని, కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లర్లను అలాట్ చేస్తూ గన్ని బ్యాగులు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను పార్టీ కార్యకర్తలను నమ్మని వ్యక్తి ఎమ్మెల్యే చల్లా..

**- ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణాలందరూ బిజెపి వెంటే...చల్లాను మించిన కాంట్రాక్టర్ రేవూరి..**

**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి...**



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 06, అక్షరం న్యూస్:** పరకాలలో విజయం బిజెపి పార్టీ దేనని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. పరకాల పట్టణం బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి మాట్లాడుతూ పరకాలలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ గెలుస్తున్నాడని అన్నారు. పరకాల మీద కపట ప్రేమ చూపెడుతున్న ధర్మరెడ్డిని ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని , ఇప్పటికే 8 మంది కౌన్సిలర్లు ఇతర పార్టీలకు పోదాం అనుకుంటే వారి ప్రామిసరీ నోట్లు చెక్కులు దగ్గర పెట్టుకొని బ్లాక్ మెయిల్ చేస్తున్న వ్యక్తి ధర్మ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గంలో ప్రజలను నమ్మని వ్యక్తి తన సొంత కార్యకర్తలను కూడా నమ్మని వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అని అన్నారు. ప్రతి సమావేశంలో మోడీ 15 లక్షలు ఇచ్చాడా అని అడుగుతున్న చల్లా నీకు హిందీ వస్తే ఒకసారి మోడీ ప్రసంగాన్ని క్షుణంగా వినాలని ఆ తర్వాత నీవు సమావేశలలో మాట్లాడాలని హెచ్చరించారు. నీవు గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు ఆడపడుచులకు బంగారం చేపిస్తానని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని ఎవరికైనా అందించావా అని ప్రశ్నించారు. నీ కార్యకర్తలకు ఇప్పటికే డబ్బులు ఇస్తున్నావని, ఒకవేళ ఇవ్వకుంటే దగ్గర ఉండరని అపనమ్మకంతో ఉన్నామని గుర్తు చేశారు. పరకాలలో బిఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలో ఉంటుందని బిజెపి పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని అన్నారు. పరకాలలో డబుల్ బెడ్ రూములు, గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు ఎటువంటి సంక్షేమ పథకాలు కూడా పూర్తిగా ఇవ్వకుండా ప్రతి ఒక్కరిని మోసం చేసిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మరెడ్డిని వ్యతిరేకిస్తూ ప్రతిరోజు పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన రేవూరి ప్రకాష్ రెడ్డి చల్లా ధర్మారెడ్డి కన్నా బడా కాంట్రాక్టర్ అని ఈయన నర్సంపేటలో ఏం అభివృద్ధి చేశాడని పరకాల కు వస్తున్నాడని ప్రశ్నించారు. కార్యకర్తలను డబ్బులు ఇచ్చి కొనడం తో కాంగ్రెస్ పార్టీ ముందుందని ఒక ఒక అపోహలో ఉన్నాడని అన్నారు. ఒక కాంట్రాక్టర్ ను మించిన ఇంకో కాంట్రాక్టర్ రేవురి ప్రకాష్ రెడ్డి ఎద్దేవా చేశారు. పరకాలలో బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ కు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని ఇప్పటికే పరకాల నియోజకవర్గంలో ఒకపక్క కాళీ ప్రసాద్, ఇంకోపక్క పెసర విజయ చందర్ రెడ్డి నియోజకవర్గంలో ప్రచారం పూర్తి అయిందని త్వరలో మరొక మారు ప్రచారం లో పాల్గొని బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ విజయ దుందుభి మోగిస్తాడని అన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు దేవుని మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజు వీరు,వరంగల్ జిల్లా కోశాధికారి పగడాల రాజకుమార్, కతాత్మకూర్ ఎంపిటిసి గుండెబోయిన రాజు, సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి మారేడు కొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు , పట్టణ ప్రధాన కార్యదర్శిలు నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, నాగెల్లి రంజిత్, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, ధర్నా నారాయణ దాసు, రేవంత్ సిద్దు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు ఓబిసి పట్టణ అధ్యక్షులు గోనెల నరసింహ,ఎస్టీ పట్టణ అధ్యక్షులు పాలకుర్తి ప్రతాప్, పట్టణ కోశాధికారి మంతెన సంతోష్, మంద రామేశ్వర్, చెరుపల్లి సునీల్,దామ సతీష్, వేనిశెట్టి రాజేష్, తాడిచెట్టు రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ నగర్,మేదర్ బస్తీ అడ్డగుట్టపల్లిలో సోమారపు ఇంటింటి ప్రచారం



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 6/ అక్షరం న్యూస్:** స్వతంత్ర అభ్యర్థి గా రంగంలోకి దిగిన సోమారపు సత్యనారాయణ ఈ రోజు 42,48 డివిజన్ లలో కళ్యాణ్ నగర్,అడ్డగుంటపల్లి మేదర్ బస్తి లో ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సోమరపు సత్యనారాయణ మాట్లాడుతూ ఇక్కడున్న కళ్యాణ్ నగర్ ప్రజలు మరియు వ్యాపారస్తులు ఒకసారి గుర్తు చేసుకుంటే కళ్యాణ్ నగర్ రోడ్లు ఎంత అద్వాన పరిస్థితి ఉండేదో మీకు తెలుసు నేను అధికారంలో ఉన్నప్పుడు ఈ కళ్యాణ్ నగర్,లక్ష్మీ నగర్ , రోడ్లను వెడల్పు చేశాను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేశాను, సెంట్రల్ లైటింగ్ సిస్టం, వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించాను తద్వారా మీ వ్యాపార అభివృద్ధి చెందింది,అలాగే 24 గంటల ఫిల్టర్ వాటరు మీకు అందించాను, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు చేశానని ఎక్కడ కూడా అపరిశుభ్రత వాతావరణం లేకుండా పూర్తి చేశానని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందెలాగా చేశానని,తిరిగి మీరు నన్ను మళ్ళీ గెలిపించుకుంటే రామగుండంలో అవినీతి రహిత పాలన అందిస్తానని,ప్రజలవిజయమే నా విజయమని మీ ఆశీస్సులతో తిరిగి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య మాజీ మేయర్ రాజమణి,కుసుమ,హేమలత,గోషిక సత్యం,మెరుగు శ్యామ్,వెంకటలక్ష్మి,రాజ్,శ్రీనివాస్,శంకరయ్య,రవి,శివకుమార్,మల్లేశం,సంపత్,కమలాకర్,కెహేవ్,రాజకుమార్,మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ,కోదాటి ప్రవీణ్,వడ్లూరి రవి,వీరన్న, బిక్షపతి,చంద్రశేఖర్ గౌడ్,సురేష్,రాయాలింగు వీరేశం, సునిల్, సురెందరు, అరవిందు, కిషోర్, సురేష్,రాకేష్ వాసు,కృప,శ్యామ్ రాజ్, నిఖిల్, యశ్వంత్, ప్రకాష్, కార్తీక్, వరుణ్,సంపత్,రాజు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మాటలు నమ్మి మోసపోవద్దు..



**వరంగల్ జిల్లా / వరంగల్ తూర్పు నియోజకవర్గం/అక్షరం న్యూస్ :** వరంగల్ మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని బిజెపి ఆధ్వర్యంలో 28వ డివిజన్ వెంకటేశ్వరస్వామి టెంపుల్, ఎల్లంబజార్, హౌసలి వీధి, పిన్నవారి స్ట్రీట్, దుర్గేశ్వరస్వామి టెంపుల్, రాధిక థియేటర్, డాల్ఫిన్ స్ట్రీట్, పిన్నవారి స్ట్రీట్, బట్టల బజార్ ప్రాంతాల్లో బిజెపి తూర్పునియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్యక్షతన ఈ రోజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కేంద్రం తెలంగాణకు చేసిన సహాయంతో పాటు కేసీఆర్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టారు. గడపగడపకూ తిరుగుతూ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నాడు .ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ... ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వంపై అసహనంతో, వ్యతిరేకతతో ఉన్నారన్నాడు. స్థానిక ఎమ్మెల్యే వరంగల్ ప్రజలకు చేసిందేమీ లేదన్నాడు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్నదని విమర్శించాడు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బందు, బిసి బందు వంటి అనేక పథకాలు కేవలం బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు మాత్రమే ఇచ్చారని , నిజమైన పేద ప్రజలకు ఇవి అందడం లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. నగరంలో ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదని, కనీసం స్థానిక ఎమ్మెల్యే ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కూడా వారికి అందుబాటులో లేకుండా పోయాడన్నాడు. ఇంటింటికీ బిజెపి కార్యక్రమంలో ప్రజలు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం స్థానిక ఎమ్మెల్యేపై ఎంత వ్యతిరేకత వున్నదో అర్ధమవుతున్నదన్నాడు. వరంగల్ తూర్పులో ఈ సారి తప్పకుండా కాషాయ జెండా ఎగురవేస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ నాయకత్వంలోనే ప్రతి వర్గానికి న్యాయం

**- రామగుండం ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 6/అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే అర్హులైన వృద్ధులందరికీ పెన్షన్ తో పాటు,3వేల రూపాయల కన్నా తక్కువ పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ సింగరేణి కార్మికులకు సైతం ఆసరా పెన్షన్ వర్తించేలా అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్తానని బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం మార్కండేయ కాలనిలో రాజ్యలక్ష్మిఫంక్షన్ హాల్లో జరిగిన సీనియర్ సిటిజన్స్ (వృద్ధుల) ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 75 రూపాయలు, 200 రూపాయలు ఇచ్చిన పెన్షన్ ను మానవీయకోణం లో ఆలోచించిన మన ముఖ్య మంత్రి కేసీఆర్ 2016 కు పెంచి ఇస్తున్నారన్నారు. తిరిగి అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరం 3016కు పెంచి,ఐదేళ్లలో 5016 రూపాయలు పెన్షన్ అందజేస్తామన్నా రు.వృద్ధుల పట్ల ఇంత మానవీయ కోణంలో ఆలోచించినముఖ్యమంత్రి దేశంలోనే మరొకరు లేరన్నారు.తెలంగాణ రాకుండా అడ్డుపడ్డ కాంగ్రెస్,టిడిపి,బిజెపి కుట్రలను చేధించి మన నీళ్లు,మన నిధులు,మన నియామకాలు మనకే కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి,చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారన్నారు.ఆకలి చావులు,ఆత్మహత్యలు లేని రాష్ట్రం కోసం,అన్ని వయసుల వారి కోసం,సబ్బండ వర్గాల ప్రజల కోసం, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని మళ్లీ గెలిపించుకోవడానికి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు.తాను గెలిచి తిరిగి అధికారంలోకి రాగానే వృద్ధులకు అవసరమైన కమ్యూనిటీ హాల్,ఇతర అవసరాలు తీరుస్తానన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,కార్పోరేటర్ బాల రాజ్ కుమార్,బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పి.టి.స్వామి,మూల విజయ రెడ్డి, అడ్డాల రామస్వామి,ముప్పిడి సత్యప్రసాద్,కాల్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



